www.dainamicnews.com

# డైనమిక్

dianamicnews Tv
dianamicnews.epaper.com

ప్రజల కోసం - ప్రగతి కోసం

విలేకరులు కావలెను
తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న డైనమిక్ దినపత్రికలో అన్ని మండలాల వారీగా విలేకరులు కావలెను.



డైనమిక్
CELL : 96523 03089

తెలంగాణా- ఎపి | సంపుటి : 1 | సంచిక : 118 | పేజీలు : 4 | ఎడిటర్ : పర్వతం పరమేష్ | శనివారం 7 ఫిబ్రవరి 2026 | వెల : 4/-

# మళ్లీ అధికారంలోకి కాంగ్రెస్

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం
- 'కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేస్తారనే కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి అప్పగించాం'
- 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారింది
- కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా నిజామాబాద్‌కు ఏం చేయలేదు
- నిజామాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- కేసీఆర్, కేటీఆర్‌లను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు



హైదరాబాద్

లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని బీజేపీ చెప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేటీఆర్, కేసీఆర్‌ను అరెస్టు చేస్తారని కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే ఇంతవరకు అతి లేదు గతి లేదని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్‌లను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. అసలు కిషన్‌రెడ్డి ఎందుకు కాపాడుతున్నారు? అని ప్రశ్నించిన సీఎం కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని ధ్వజమెత్తారు. ఎప్పుడో కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి, మీరు కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి? అని ప్రతిపక్షంపై ప్రశ్నలు సంధించారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఫిబ్రవరి 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా తెలంగాణకు గొప్ప నాయకులను అందించిందని, మున్సిపల్ ఎన్నకల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలని జిల్లా ప్రజానికాన్ని కోరారు. 10 ఏళ్ల - మిగతా3లో




## ఛాలెంజ్ ఓటు

- ఓట్లు పలు రకాలు
- ఎన్నికల్లో రంగురంగుల కవర్లు
- ఎన్నికల్లో పలు రకాల ఓట్లు
- ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, నాట్ టు ఓటు విధానాలు
- ఓటరు ప్రతి సమస్యకు నిర్దేశించిన ప్రకారం పరిష్కారాలు

హైదరాబాద్

ఎన్నికల్లో పలు రకాల ఓట్లు ఉంటాయని ఇప్పటికీ చాలా మందికి తెలియదు. వీటిలో ముఖ్యమైనవి ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, నాట్ టు ఓటు వంటి విధానాలను ఎన్నికల సంఘం ప్రవేశ పెట్టింది. ఓటరును పోలింగ్ ఏజెంట్ ఛాలెంజ్ చేసిన సమయంలో రూ.5 నగదును వారి వద్ద నుంచి తీసుకొని ఓటరు గుర్తింపును పోలింగ్ అధికారి పరిశీలించి నిర్ధారణ చేస్తారు. అధికారులు సంతృప్తి చెందితే, ఆ ఓటరును వెంటనే ఓటు వేయడానికి అనుమతిస్తారు. ఒక ఓటరు ఓటును అంతకు ముందే వేరే ఎవరైనా వేసినట్లు సదరు ఓటరు నిర్ధారిస్తే పోలింగ్ అధికారులు తమకు ఇచ్చిన బ్యాలెట్ పేపర్లలో చివరి బ్యాలెట్ పేపరును సదరు ఓటరుకు - మిగతా3లో




## మీకు ఏది సరైనదనిపిస్తే అదే చేయండి

- మోదీ ప్రసంగంపై రాహుల్ సెటైర్
- ప్రధాని ప్రసంగంపై రాహుల్ వ్యంగ్య విమర్శ
- మకర్ ద్వార్ వద్ద ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నినాదాలు
- కీలక ప్రశ్నలకు మోదీ సమాధానం ఇవ్వలేదని జైరాం రమేశ్ ఆరోపణ



## మా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము ప్రధానికి లేదు

- ప్రధాని చేసిన ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటి కూడా లేదు
- మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంట్‌ను నడపడం లేదు
- నరేంద్రమోదీ అబద్ధాలు మళ్లీమళ్లీ చెప్పడమే తన పనిగా పెట్టుకున్నారు
- ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే



## ప్రజలే మిమ్మల్ని వద్దనుకున్నారు

- ప్రశాంత్ కిశోర్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- బిహార్ ఎన్నికల సమయంలో ఎన్‌డీఏ కూటమి మహిళలకు రూ.10 వేలు పంపిణీ చేసింది
- అసెంబ్లీ ఎన్నికల్లో నియామావళిని ఎన్‌డీఏ కూటమి ఉల్లంఘించిందని సుప్రీంకోర్టులో ప్రశాంత్ కిశోర్ పిటిషన్
- 'ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారు' అని చురకలంటించింది

# స్పీకర్‌పై సుప్రీం ఆగ్రహం



- ఎమ్మెల్యేల కేసు.. స్పీకర్‌పై సుప్రీంకోర్టు సీరియస్
- మూడు వారాల్లో నిర్ణయం తీసుకోకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు చేపడతామని
- తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సుప్రీంకోర్టు చివరిగా మరో అవకాశం
- అనర్హత అంశాన్ని తేల్చాలని ఇప్పటికే స్పీకర్‌కు చాలా సమయం ఇచ్చామని వ్యాఖ్యానించిన ధర్మాసనం..
- అనర్హత పిటిషన్లపై విచారణ పూర్తిచేసి కోర్టుకు నివేదిక సమర్పించాలని స్పీకర్‌ను ఆదేశం

ఢిల్లీ

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత కేసు విషయంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మూడు వారాల్లో నిర్ణయం తీసుకోకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు చేపడతామని హెచ్చరించింది. తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సుప్రీంకోర్టు చివరిగా మరో అవకాశం ఇచ్చింది. బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై నేడు సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టీన్ జార్జ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ - మిగతా3లో




## విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

- రూ.1.50 కోట్ల పెనాల్టీ చెల్లించాల్సిందే!
- టీవీకే చీఫ్ పిటిషన్ కొట్టివేత
- ఆదాయపు పన్ను శాఖ ఆర్డర్ సమంజసమేనన్న న్యాయస్థానం
- 2015 నాటి సోదాల్లో బయటపడ్డ లెక్కలు
- రూ.15 కోట్ల ఆదాయన్ని దాచారని అభియోగం

## దేవుడిపై ఒట్టేసి రైతులను మోసం చేసిన పాపాత్ముడు రేవంత్‌రెడ్డి

- కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీ మీద పన్నుల భారం మోపింది
- మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం పడుతుందని ఆపాం
- కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారు
- అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారు
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు



జిన్నారం

మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు పటాన్‌చెరువు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీలో శుక్రవారం పర్యటించారు. జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిన్నారం గ్రామం గ్రామపంచాయతీగానే ఉండాలని కోరుకున్నామని, మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం - మిగతా3లో

## రాయినిగూడెం వివో బిల్లింగ్ ఓపెనింగ్ చేసిన ఎంపీడీఓ



**(గరిడేపల్లి, ఫిబ్రవరి 06 డైనమిక్ న్యూస్)** గరిడేపల్లి మండలంలోని రాయినిగూడేం గ్రామంలో మహిళా స్త్రీ శక్తి భవన్ ఓపెనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండు రామాంజి గౌడ్, ఏపీఓ ఏపీఎం, గ్రామ సెక్రెటరీ సునీత, ఉప సర్పంచ్ పిడమర్తి నాగరాజు, మాజీ ఎంపీటీసీ సందీప్, మాజీ సర్పంచ్ కడప దేవదానం, వార్డ్ మెంబర్స్ అమరారపు బాబు, గుండు గురవయ్య, అమరారపు కరుణాకర్, అమరారపు తిమోతి రాజు, రాచమల్ల శ్రీకాంత్, గుండు ఉషారాణి, డాక్టర్ సుష్మ, సిబ్బంది అన్నపూర్ణ, అంజమ్మ, గుండు నరేష్, గుండు వెంకన్న, అంజయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అవసరమున్న రైతులు మాత్రమే యూరియా యాప్‌లో బుకింగ్ చేయాలి

**జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి**




**పాలకవీడు,డైనమిక్ న్యూస్** పాలకవీడు మండల కేంద్రం, జానపహాడ్‌లోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. నూతన ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లాలో యూరియా కొరత లేదని, సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. అవసరమున్న రైతులు మాత్రమే యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలని సూచించారు. యాప్‌కు ఫోన్ నంబర్ లింక్ లేకపోతే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి అప్డేట్ చేసుకోవాలన్నారు. మోతాదుకు మించి యూరియా వాడితే పంటలకు నష్టం వాటిల్లుతుందని, శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు పి.గోపి, వై.శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## నేరేడు చర్ల మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**శాంతియుత, నిష్పక్షపాత ఎన్నికలే లక్ష్యంగా పోలీస్ కవాతు**




**నేరేడుచర్ల, డైనమిక్ న్యూస్** నేరేడు చర్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో భద్రతా ఏర్పాట్లను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మున్సిపాల్టీ పరిధిలో భారీ సంఖ్యలో పోలీస్ సిబ్బందితో పోలీస్ కవాతు నిర్వహించారు. హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు, స్థానిక ఎస్ఐ రవీందర్, గరిడేపల్లి ఎస్ఐ నరేష్, పాలకవీడు ఎస్ఐ కొటేష్ ఆధ్వర్యంలో కవాతు సాగింది. ప్రధాన రహదారులు, జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలు, సమస్యాత్మక కాలనీల్లో పోలీసులు పాదయాత్రగా గస్తీ నిర్వహించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యమని, గొడవలు, రెచ్చగొట్టే చర్యలను అడ్డుకోవడంతో పాటు అక్రమ మద్యం, డబ్బు పంపిణీపై నిఘా పెంచినట్లు అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజల సహకారం అవసరమని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ చర్యలతో పట్టణంలో భద్రతా భావన పెరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## నేరేడుచర్లలో బిఆర్ఎస్‌లో చేరిన పాలువాయి కృష్ణమూర్తి



**నేరేడు చర్ల, డైనమిక్ న్యూస్** నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆర్యవైశ్య సంఘం నాయకులు మాజీ కౌన్సిలర్ పాలువాయి కృష్ణమూర్తి బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ బి ఆర్ ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ జయబాబు, మాజీ మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు : రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



**నల్గొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర డీఐజీ మహేష్ భగవత్‌తో కలిసి ఉమ్మడి నల్గొండ, నిజామాబాద్ జనరల్ అబ్జర్వర్లు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐజీ మహేష్ భగవత్ మాట్లాడుతూ అక్రమ మద్యం, డబ్బు, ప్రలోభాలపై ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు నిరంతరం నిఘా ఉంచాలని, అంతరాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ నల్గొండ కార్పొరేషన్‌తో పాటు 6 మున్సిపాలిటీల్లో 164 ప్రాంతాల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు, సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు, 47 రూట్ మొబైళ్లతో ప్రశాంతంగా ఎన్నికలు జరిపేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా సాధారణ పరిశీలకులు రమేష్, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, వై. అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## సీఎంఆర్ బకాయిలు ఈనెల 28లోగా చెల్లించాలి




**నల్గొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** 202425 సంవత్సరానికి సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) బకాయిలను ఈనెల 28లోగా పూర్తిగా చెల్లించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్షలో 202425 సీఎంఆర్ లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని, అలాగే 202526 రబీ సీజన్‌కు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పోలింగ్‌కు 18 రకాల గుర్తింపు కార్డులు చెల్లుబాటు



**నల్గొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** ఈ నెల 11న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జిల్లాలోని మున్సిపాలిటీలకు జరగనున్న ఎన్నికల పోలింగ్‌లో ఓటర్లు తప్పనిసరిగా ఎన్నికల సంఘం అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకదాన్ని చూపించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ తెలిపారు. ఆధార్, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఫోటోతో కూడిన బ్యాంక్ పాస్‌బుక్, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటో రేషన్ కార్డు, పెన్షన్ పత్రాలు, సర్వీస్ ఐడీ కార్డు, ఎన్‌పీఆర్ స్మార్ట్ కార్డు, పట్టదార్ పాస్‌బుక్, వైకల్య ధృవీకరణ పత్రం తదితర గుర్తింపు కార్డులు పోలింగ్ కేంద్రాల్లో చెల్లుబాటు అవుతాయని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకువచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## అంగరంగ వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం



**కారం పూడి, డైనమిక్ న్యూస్** కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పీఠాధిపతి మండోజి వీరబ్రహ్మచారి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు రోజుల పాటు తిరునాళ్ల మహోత్సవాలు నిర్వహించనున్నట్లు పీఠాధిపతి తెలిపారు. శుక్రవారం శ్రీ గోవిందాంబదేవి, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం, విగ్రహాల ఊరేగింపు, శనివారం శివపార్వతుల కళ్యాణం, అనంతరం మహా అన్నదానం, విద్యుత్ ప్రభలు, నృత్య కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.


## లైంగిక వేధింపుల నిరోధక చట్టం అమలు తప్పనిసరి

**అంతర్గత ఫిర్యాదు కమిటీ ఏర్పాటు చేయాలి జిల్లా సంక్షేమ అధికారిణి జు. హరిత (ఖీూజ)**



**నల్గొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పరిశ్రమల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం2013 ప్రకారం తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదు కమిటీ (×జ) ఏర్పాటు చేయాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి కుమారి జు. హరిత తెలిపారు. కమిటీ ఏర్పాటు చేయని లేదా షీబాక్స్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల సంబంధిత సంస్థలు వెంటనే ×జ ఏర్పాటు చేసి, పూర్తి వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.

## కారంగుల విజయకు జోరుగా ప్రచారం



**హుజూర్ నగర్, డైనమిక్ న్యూస్** పట్టణంలోని 16వ వార్డులో సీపీఐ, సీపీఎం మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కారంగుల విజయ వెంకటేశ్వర్లు గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం గడపగడప ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలు హస్తం గుర్తుకు ఓటు వేసి కారంగుల విజయను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులైన నిరుపేదలకు రామస్వామి గుట్ట వద్ద డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇప్పిస్తానని కారంగుల విజయ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్ గౌడ్, సీపీఐ నాయకులు పోనుగుపాటి వాసుదేవరావు, బత్తిని వీరప్రసాద్ గౌడ్, చామకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేటలో రెండు అంగన్వాడీ భవనాలకు భూమి పూజ



**డైనమిక్ న్యూస్, మాసాయిపేట** మాసాయిపేట మండల కేంద్రంలో రెండు అంగన్వాడీ భవనాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా చేపట్టారు. ఈ రెండు భవనాలకు రూ.24 లక్షల నిధులు మంజూరయ్యాయని, ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఒక భవనం రెండో వార్డులో, మరొకటి ఐదో వార్డులో నిర్మించనున్నట్లు చెప్పారు. స్థల దాతలు కేశవ, వీరన్న కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పసుల వెంకటేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, పార్టీ నాయకులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో పార్టీలకతీతంగా స్వతంత్ర అభ్యర్థికి మద్దతు



**డైనమిక్ న్యూస్, సూర్యాపేట** సూర్యాపేట మున్సిపాలిటీ 11వ వార్డులో పండ్ల బుట్ట గుర్తుతో పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి ఎలుగురి ఇందిర వీరయ్య గౌడ్‌కు పార్టీలకతీతంగా ప్రజల మద్దతు పెరుగుతోంది. ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, పార్టీల రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని చెప్పారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలు ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోలేదని విమర్శించారు. నిజాయితీగా పనిచేసే, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధే ధ్యేయంగా ప్రతి వీధి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో పండ్ల బుట్ట గుర్తుకు ఓటు వేసి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా: రుద్రంగి రవి



**డైనమిక్ న్యూస్,సూర్యాపేట** 42వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి రుద్రంగి రవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు చేయి గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానన్నారు. గెలిస్తే రోడ్లు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుణగంటి సైదులు, మామిడి సుధాకర్, గుండెపురి జానయ్య, కోడూరి సైదులు, కలకొండ జగదీష్, సందన బోయిన మోహన్, సట్ల మధు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన కోదాడ 31వ వార్డు అభ్యర్థికి అభినందనలు తెలిపిన మాజీ ఎంపీపీ



**డైనమిక్ న్యూస్, మోతే** కోదాడ మున్సిపల్ కార్పొరేషన్ 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబుకు మోతె మండలం మాజీ ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీని మరింత బలోపేతం చేయడంలో వెంకటరత్నం బాబు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల సైదులు గౌడ్, మండల నాయకులు, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన కృషి సఖీలు




**గరిడేపల్లి,డైనమిక్ న్యూస్** కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) గడ్డిపల్లి, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ (చీవీచీఖీ) ప్రాజెక్టు కింద కృషి సఖీలకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణలో భాగంగా నాలుగో రోజు సిరిపురం (నడిగూడెం మండలం)లో సమీకృత ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. సిరిపురం గ్రామ రైతు వశీకర్ల శేషు కుమార్ తన 1.5 ఎకరాల భూమిలో సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేస్తున్న పంటలు, గొర్రెలు, నాటు కోళ్ల పెంపకం, పండ్ల తోటల నిర్వహణ వివరాలను కృషి సఖీలకు వివరించారు. కేవీకే శాస్త్రవేత్తలు డి. నరేష్, ఎ. కిరణ్ జీవామృతం, ఘన జీవామృతం, వర్మి కంపోస్ట్, వేస్ట్ డీకంపోజర్ తయారీ విధానాలతో పాటు అగ్నిస్త్రం, దశపర్ణి కషాయం, నీమాస్త్రం వంటి కషాయాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీపీడీ (ఆత్మ) జి. నివేదిత, వ్యవసాయ అధికారులు కే. మల్లారెడ్డి, బి. భువనేశ్వరి, సిరి ఫౌండేషన్ చైర్మన్ ఎం. గోపయ్యతో పాటు 30 మంది కృషి సఖీలు పాల్గొన్నారు.

# దేవుడిపై ఒట్టేసి రైతులను మోసం చేసిన పాపాత్ముడు రేవంత్‌రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

పడుతుందని ఆపామని చెప్పారు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీ మీద పన్నుల భారం మోపిందని, ఇప్పుడు ఎవరికి ఓటేద్దాం..? అని ఓటర్లను ప్రశ్నించారు. మనల్ని మంచిగా చూసుకున్న వాళ్ళకు, మన భారాన్ని తగ్గించే వాళ్ళకే ఓటేద్దామని అన్నారు. కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు..? అని ప్రశ్నించారు.

మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడని హరీష్‌రావు విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 చొప్పున బాకీ పడిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేదని, రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవని చెప్పారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి



ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మగవాళ్లకు టికెట్ రేట్ డబుల్ చేశాడని తెలిపారు. ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. నాటేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్‌లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడని రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు మండిపడ్డారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోసపోవద్దని హెచ్చరించారు. మహిళలకు రావాల్సిన రూ.60,000, అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. అవ్వతాతలు పెన్షన్ అడిగితే లాగుల తొండలు ఇడిసిపెడతా అంటాడని, మహిళలు హామీల గురించి అడిగితే మెడలో పేగులు వేసుకుంటా అంటాడని, తులం బంగారం ఏదని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని హరీష్‌రావు సీఎంను విమర్శించారు. ప్రశ్నిస్తే కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సీఎం అహంకారాన్ని దించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లు ఓపిక పట్టాలని, వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. జిన్నారం సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. రేవంత్ రెడ్డి ముస్లింలకు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని, కాబట్టి అందరూ ఏకమై కారు గుర్తు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# విజయారెడ్డి ఆత్మహత్య వెనుక ఏం జరిగింది

**హైదరాబాద్ :** ఏ కాకి కూడా ఏకాకి కాదు అంటారు. దీనిని బట్టి ఒంటరిగా ఉండడాన్ని చివరికి పక్షులు కూడా తట్టుకో లేవు. అందువల్లే అవి గుంపులుగా వెళ్తాయి. సమూహం లాగా బతుకుతుం టాయి. పక్షులతో పోల్చి చూస్తే ఎంతో తెలివైన మనుషులు మాత్రం ఇప్పుడు ఒంటరితనాన్ని కోరు కుంటున్నారు. కొందరు అందులో ఆనందాన్ని వెతుక్కుం టుంటే.. మరికొందరేమో ఆ ఒత్తిడి తట్టుకోలేక కీలక నిర్ణయా లు తీసుకుంటున్నారు. వారు తీసుకుంటున్న నిర్ణయాలు కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.ఇటీవల హైదరాబాద్ నగరంలో చర్లపల్లి, ఘట్ కేసర్ ప్రాంతాల మధ్య విజయ రెడ్డి అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. తన కుమార్తె చేతన, కుమారుడు విశాల్ తో ఆమె ఆత్మహత్య చేసుకుంది. విజయ రెడ్డి తన కుమార్తె, కుమారుడితో కలిసి అలా చనిపోడాన్ని చాలామంది జీర్ణించుకోలేకపోతున్నారు. గూడ్స్ రైలు కింద పడి అలా చనిపోవడం అందరినిగ్భ్రాంతికి గురిచేస్తుంది.పోలీసులు విజయరెడ్డి ఫోన్, లాప్ టాప్ స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపిస్తున్నారు. అయితే ఇప్పటికే కొంతమందిని పోలీసులు విచారించారు. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు ఒక ప్రాథమిక అంచనాకొచ్చారు. విజయ రెడ్డి ఒంటరితనం వల్లే ఇంతటి దారుణానికి కారణమని తెలుస్తోంది. ఈ ఘటన కంటే ముందు విజయ రెడ్డి కారులో ప్రయాణించారు. ఆ సమయంలో ఆమె పిల్లలు కూడా ఉన్నారు. జీవితం.. ఎదురయ్యే సవాళ్లు.. ఒంటరితనం వంటి వాటిని పిల్లలకు విజయ రెడ్డి వివరించినట్టు తెలుస్తోంది. అందువల్లే వారు కూడా తల్లితో పాటు వెళ్లిపోయారు. ఈ ఘటన జరిగిన తర్వాత విజయ రెడ్డి, ఆమె పిల్లలకు వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. భర్త సురేందర్ రెడ్డి దుబాయ్ నుంచి వచ్చిన తర్వాత అంత్యక్రియలు జరిపారు.సురేందర్ రెడ్డి కి విజయకు 2007లో పెళ్లి జరిగింది. సురేందర్ కు 4 సంవత్సరాల క్రితం ఉద్యోగం రావడంతో దుబాయ్ వెళ్లిపోయాడు. విజయ రెడ్డి తన పిల్లలతో కలిసి ఉప్పల్ డిపోలో రాఘవేంద్ర నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. విజయ రెడ్డి తో పాటు ఆమె తల్లి కూడా ఉంటున్నారు. విజయరెడ్డి ఐటీ ఇండస్ట్రీలో





పనిచేస్తారు. ఆమె విధులు కూడా రాత్రిపూట ఉంటాయి. అందువల్లే పిల్లల్ని హాస్టల్లో ఉంచి చదివిస్తున్నారు. అయితే పిల్లల భవిష్యత్ కోసం విజయ రెడ్డి, సురేందర్ రెడ్డి ఉద్యోగాలు చేస్తున్నారు. సురేందర్ రెడ్డి దుబాయ్ లో ఉన్నారు. నాలుగేళ్లు ఆయన అక్కడే ఉండడంతో విజయ రెడ్డి లో ఒంటరితనం అనే భావన వ్యాపించింది. దీనికి తోడు గడచిన 15 రోజులుగా ఆమె ఒంటరితనంతో తీవ్రంగా ఇబ్బంది పడింది. స్నేహితులు, కుటుంబ సభ్యులు, తెలిసిన వారితో ఇదే విషయం చెప్పి బాధపడేది.తన ఆత్మహత్య లేఖను వాట్సాప్ స్టేటస్ గా విజయ రెడ్డి పెట్టింది. దీనిని బట్టి ఆమె ఎంత వేదనకు గురిందో అర్థం చేసుకోవచ్చు. హాస్టల్ నుంచి తన పిల్లల్ని తీసుకొచ్చిన విజయ రెడ్డి.. తన కారును చర్లపల్లి రైల్వే స్టేషన్ లో పార్కింగ్ ప్లేస్ లో నిలిపింది. పార్కింగ్ నిర్వాహకులు ఇచ్చే చీటీ మీద.. తనకు బతికే ఉద్దేశం ఏమాత్రం లేదని.. తన చనిపోతే పిల్లలు కూడా ఒంటరి అవుతారని భావించి.. ఈ నిర్ణయం తీసుకుంటున్నానని రాసింది. ఆ చీటీని కారులోనే ఉంచింది. దానిని ఫోటో తీసి వాట్సప్ స్టేటస్ గా పెట్టింది.విజయ రెడ్డి ఐటి ఇండస్ట్రీలో పనిచేస్తూ ఉంటుంది. ఆమె బృందంలో 15 మంది ఉన్నారు. చివరగా ఆమె ఇద్దరు ఐటీ నిపుణులతో చాటింగ్ చేసినట్టు తెలుస్తోంది. వారిద్దరిని కూడా పోలీసులు విచారించారు. అయితే ఇందులో ఒక వ్యక్తి ఐ యాం సారీ మేడం అని మెసేజ్ పెట్టారు. దానిని పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఐటీ ఇండస్ట్రీలో పని చేస్తున్నప్పుడు ఇటువంటి తప్పులు సర్వ సాధారణమని.. అందువల్లే ఆమెకు అటువంటి సందేశాలు నిత్యం పంపుతూ ఉంటామని ఉద్యోగులు చెప్పారు. మరోవైపు విజయ రెడ్డి కుటుంబంలో ఏవైనా ఆస్తి తగాదాలు.. ఇతర ఇబ్బందులు ఉన్నాయా.. అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పొల్యూషన్ రాజధానిగా హైదరాబాద్

**హైదరాబాద్ :** దేశరాజధాని ఢిల్లీ వాయు కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారింది. అక్కడున్న ప్రజలు.. వాయు కాలుష్యం బారిన పడి ఆరోగ్యాన్ని పోగొట్టుకుంటున్నారు. వీవీఐపీలు ఢిల్లీ వదిలి శివారు ప్రాంతాలకు మకాం మార్చేస్తున్నారు. అదే బాటలో ముంబై, చండీగఢ్ నడుస్తున్నాయి. అయితే వీటి బాటలోనే సౌత్ లో కీలక కేపిటల్ హైదరాబాద్ తయారైంది. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో కాలుష్యం ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్ నిర్దేశిత ప్రమాణాలను దాటేసింది. భాగ్యనగరం వాయు కాలుష్య కోరల్లో చిక్కుకుంటోంది. దేశ రాజధాని ఢిల్లీ, ముంబై వంటి నగరాలతో పోలిస్తే గాలి నాణ్యత మెరుగ్గా ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాల మెట్రో నగరాలతో పోల్చితే హైదరాబాద్‌లోనే పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) వెల్లడించింది.హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్' సదస్సులో పీసీబీ విడుదల చేసిన గణాంకాలు నగరవాసులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం గాలిలో సూక్ష్మ ధూళికణాలు (ఖఓ-10) 40 మైక్రోగ్రాములు ఉండాలి. కానీ, హైదరాబాద్‌లో ఇది 82 నుంచి 88 ఎంజీల వరకు ఉంటోంది. అంటే ఉండాల్సిన దానికంటే రెట్టింపు కాలుష్యాన్ని మనం పీలుస్తున్నాం. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) పరిమితి 60 ఎంజీతో పోల్చినా, హైదరాబాద్‌లో 35 శాతం అధిక కాలుష్యం ఉన్నట్లు స్పష్టమైంది.గత ఏడాది పొడవునా నగరంలో ఒక్క రోజు కూడా 'స్వచ్ఛమైన గాలి' ఉన్నట్లు రికార్డు కాలేదు. గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) కేవలం 'మధ్యస్థం' లేదా 'సంతృప్తికరం' స్థాయిలకే పరిమితమైంది. ఈ ఏడాది జనవరిలో పీఎం-10 స్థాయి



గరిష్ఠంగా 105 ఎంజీ వరకు వెళ్లడం నగర గాలిలో పెరుగుతున్న విషతుల్యతకు నిదర్శనం.నగరంలో వాహనాల రద్దీ పెరగడంతో ఏడు ప్రధాన ప్రాంతాలను 'కాలుష్య హాట్‌స్పాట్లు'గా అధికారులు గుర్తించారు. అవి ఖైరతాబాద్-కోఠి, జీడిమెట్ల, బీహెచ్ఈఎల్-అమీర్‌పేట, నాంపల్లి-చార్మినార్, మెహిదీపట్నం-హైటెక్‌సిటీ-కూకట్‌పల్లి, సికింద్రాబాద్-సైనిక్‌పురి, ఎల్‌బీనగర్-కోఠి. ఈ ప్రాంతాల్లో గాలి నాణ్యతను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు అవసరమని పీసీబీ స్పష్టం చేసిందివాయు కాలుష్యం పెరగడానికి కేవలం వాహనాలే కాకుండా, నగర శివార్లలో జరుగుతున్న నిర్మాణ పనులు, పరిశ్రమల ఉద్గారాలు కూడా ప్రధాన కారణమవుతున్నాయి. పీఎం-10 స్థాయి పెరగడం వల్ల శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెంచకపోతే గాలి నాణ్యత మరింత పడిపోయే ప్రమాదం ఉంది.

## పొలిటికల్ హీట్ పెంచుతున్న పార్టీలు

**హైదరాబాద్ :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల హీట్ నడుస్తోంది. అధికార, విపక్షాలు ప్రచార రంగంలో దూసుకెళ్తున్నాయి. ఈ క్రమంలో జనసేన చీఫ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ ఎంట్రీ ఇప్పుడు పొలిటికల్ హీట్‌ను పెంచుతుంది. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్ధతుగా పవన్ ప్రచారం చేయనున్నారు. దీంతో అన్న వస్తున్నారంటూ తెలంగాణ జనసేన నేతలు ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో జనసేన అభ్యర్థులు సైతం బరిలో నిలిచారు. బీజేపీకి మద్దతు మద్దతే ఇటు పోటీపోటీనే అంటూ నిజామాబాద్, నల్లగొండ, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, వరంగల్ జిల్లాల్లో జనసేన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, వాళ్ల గెలుపుకోసం కూడా పవన్ ప్రచారం చేస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే పవన్ తెలంగాణ ఎంట్రీపై అప్పుడే నెక్ట్స్ లెవల్ రాజకీయం షురూ అయ్యింది. అధికార కాంగ్రెస్, జనసేన మధ్య మాటల యుద్ధం పొలిటికల్ కాక రేపుతోంది.తెలంగాణలో జనసేనకు అసలు చోటే లేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. గతంలో తెలంగాణ భాష, సంస్కృతిని తక్కువ చేసి మాట్లాడిన పవన్ కల్యాణ్‌ను ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మే ప్రసక్తే లేదని ఘాటుగా రియాక్ట్ అయ్యారు. పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకుంటే సరిపోతుందంటూ విమర్శలు గుప్పించడం ఇప్పుడు రచ్చ లేపుతోంది. మహేష్‌కుమార్ గౌడ్ కామెంట్స్‌పై తెలంగాణ జనసేన నుంచి గట్టి కౌంటరే వచ్చింది.

## మళ్లీ అధికారంలోకి కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందన్న ఆయన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ఇందూరుకు ఏం చేయలేదన్నారు. కాళేశ్వరంపై కేంద్రప్రభుత్వం చర్యలు ఏమైయ్యాని బీజేపీని అడుగుతున్నట్లు చెప్పారు.

**మళ్లీ అధికారంలోకి కాంగ్రెస్**

నిజామాబాద్ పసుపు బంగారంతో పోటీ పడేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇక్కడి వ్యవసాయం తెలంగాణకే కాదు దేశానికే ఆదర్శం అని కొనియాడారు. నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ప్రశంసలు కురిపించారు. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్‌లోని ప్రాజెక్టుల పూర్తికి, అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. టీపీసీస అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ సూచనలతో నిజామాబాద్‌లో అభివృద్ధి పనులు చేస్తున్నామని సీఎం తెలిపారు. నిధులు విడుదల చేసి మున్సిపాల్టీలను అభివృద్ధి చేయాలనుకున్నా, 90 శాతం మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్ సభ్యులే ఉన్నారని అన్నారు. ఒకవేళ నిధులు ఇచ్చినా అభివృద్ధి చేస్తారనే నమ్మకం లేదని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే మున్సిపాల్టీల్లో వేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు.

"నిధులు విడుదల చేసి మున్సిపాల్టీలను అభివృద్ధి చేయాలనుకున్నాం. 90 శాతం మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్ సభ్యులే ఉన్నారు. నిధులు ఇచ్చినా అభివృద్ధి చేస్తారనే నమ్మకం లేదు. మన వారిని గెలిపించుకుంటేనే మున్సిపాల్టీల్లో అభివృద్ధి. మహేశ్‌గౌడ్ సూచనలతో నిజామాబాద్‌లో అభివృద్ధి పనులు చేస్తున్నాం" -రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

నిజామాబాద్‌కు ఏం తెచ్చారు

బీజేపీలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు పరపతి లేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదు? అని ప్రశ్నించారు. బీజేపీ నేతలు తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు తీసుకురావడం లేదని ఆక్షేపించారు. నిజామాబాద్‌కు ఏం తెచ్చారని ధర్మపురి అర్వింద్‌ను అడుగుతున్నట్లు చెప్పారు. తాను అందిరి వాడినని తనకు కులం, మతం లేదని సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభలో అన్నారు. అన్ని మతాలను, కులాలను సమన్వయం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రెండుసార్లు ఎంపీగా గెలిపిస్తే నిజామాబాద్‌కు ధర్మపురి అర్వింద్ ఏం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా స్పందిస్తూ "లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చాం, 3.17 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం, గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు."

7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ తెలిపారు. దేశంలోనే తొలిసారి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడం కాంగ్రెస్ పార్టీ ఘనత అని పేర్కొన్నారు. మున్సిపల్ ప్రచారంలో కార్యకర్తలు మన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని చెప్పారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చామని, 2023 బీఆర్ఎస్ ప్రభుత్వం ఖరీఫ్‌లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగులు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని అన్నారు.

## స్పీకర్‌పై సుప్రీం ఆగ్రహం

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యేల విచారణకు సమయం పొడిగించాలని స్పీకర్ తరఫున సంఘ్వీ కోర్టును కోరారు. ఒక ఎమ్మెల్యే అనర్హత పిటిషన్ విచారణ జరిగిందని, ఇంకో ఇద్దరు ఎమ్మెల్యేల విచారణ జరుగుతుందని అభిషేక్ సింఘ్వీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మాసనం.. మరో మూడు వారాల సమయం ఇచ్చింది. మూడు వారాల్లో నిర్ణయం తీసుకోకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు చేపడతామని హెచ్చరించింది. అయితే, గత విచారణ సందర్భంగా.. అనర్హత అంశాన్ని తేల్చాలని ఇప్పటికే స్పీకర్‌కు చాలా సమయం ఇచ్చామని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అనర్హత పిటిషన్లపై విచారణ పూర్తిచేసి కోర్టుకు నివేదిక సమర్పించాలని స్పీకర్‌ను ఆదేశించింది. అనంతరం విచారణను వాయిదా వేసింది.

## ఛాలెంజ్ ఓటు

-మొదటిపేజీ తరువాయి

అందజేస్తారు. ఆ బ్యాలెట్ పేపరును ప్రత్యేక కవర్‌లో పెట్టి పోలింగ్ అధికారి తన దగ్గరే ఉంచుకుంటారు. తాను ఓటు వేయను అని ఎవరైనా ఓటరు నిర్ధారించిన పక్షంలో అతన్ని పోలింగ్ అధికారి నిర్మోహమాటంగా వెనక్కి పంపించవచ్చు. ఏవైనా ఎన్నికలు నిర్వహించేటప్పుడు ప్రిసైడింగ్ అధికారులు ఎంతో కీలకం. పోలింగ్ సామగ్రి స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ సామగ్రి తిరిగి అప్పగింత వరకు తదితర పనుల్లో వీరి పాత్ర చాలా ఉంటుంది. పోలింగ్ విధుల్లో భాగంగా ప్రిసైడింగ్ అధికారులు పలు రకాల ఫారాలు నింపి వాటిని నిర్దేశించిన రంగు కవర్లలో జాగ్రత్తగా భద్రపరచాల్సి ఉంటుంది.

బ్రౌన్ కలర్ కవర్ : బ్యాలెట్ పేపరు ఎకౌంట్ ఫారం-23, పీవో డైరీ, పీవో డిక్లరేషన్, పేపర్ సీల్ అకౌంట్, విజిట్ షీట్.

గ్రీన్ కలర్ కవర్ : మార్కుడు కాపీ, వాడని బ్యాలెట్ పేపర్లు, సంతకం చేసి వాడని బ్యాలెట్ పేపర్లు, టెండర్ బ్యాలెట్ పేపర్, రహస్యతను పాటించనందున రద్దు చేసిన బ్యాలెట్ పేపర్లు, ఇతర రద్దు చేసిన బ్యాలెట్ పేపర్లు, వాడిన బ్యాలెట్ పేపర్ల కౌంటర్ ఫైల్స్‌ను గ్రీన్ కలర్ కవర్లలో పెడతారు.

ఎల్లో కలర్ కవర్ : ఇతర మార్కుడు కాపీ, పోలింగ్ ఏజెంట్ అపాయింట్‌మెంట్ లెటర్ ఫారం-10, ఓటరు జాబితా ఫారం-21, ఓటరు ఏజ్ డిక్లరేషన్, రీవొకేషన్ ఆఫ్ పోలింగ్ ఏజెంట్ ఫారం-10ఏ, ఈడీసీ, ఛాలెంజ్ ఓటరు లిస్ట్ ఫారం-19, అంధ ఓటర్ల డిక్లరేషన్ ఫారం-20, ఛాలెంజ్ ఓటర్స్ రిసిప్ట్ బుక్, నగదు, ఉపయోగించని, పాడైన పేపర్ సీల్స్ పసుపు పచ్చని కవర్లో భద్రపరుస్తారు.

బ్లూ కలర్ కవర్ : మెటల్ సీల్, స్టాంప్ ప్యాడ్, పీవో హ్యాండ్ బుక్, ఇండలబుల్ ఇంక్, యారో క్రాస్ రబ్బర్ స్టాంప్, డిస్టింగ్ విస్టింగ్ మార్కు రబ్బర్ స్టాంప్.

వైట్ కలర్ కవర్ : మిగిలిన అన్ని వస్తువులను ఇందులో చేరుస్తారు.

ఓటర్ల జాబితా రూపకల్పన, ఎన్నికల నిర్వహణ బాధ్యతలు, పర్యవేక్షణ అధికారాలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఉన్నాయి. సాధారణ ఎన్నికలు, మధ్యంతర ఎన్నికలు, ఉపఎన్నికలను సీఈసీ నిర్వహిస్తుంది. అత్యున్నత రాజ్యాంగ పదవులైన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలను సైతం నిర్వహిస్తుంది. లోక్‌సభ, రాజ్యసభ, విధానసభ, విధాన పరిషత్‌లకు కూడా ఎన్నికలు నిర్వహిస్తుంది. భారత ప్రజాప్రాతినిధ్య చట్టాల అమలుకు ఎంతో కృషి చేస్తుంది. రాజకీయ పార్టీల చిహ్నాల (గుర్తులు) వివాదాలు పరిష్కరించడంలో ఒకరకంగా అర్ధ న్యాయవ్యవస్థగా ఉంటుంది. ప్రధాన, ఇతర ఎన్నికల కమిషనర్లు రాష్ట్రపతి ద్వారా నియమకమవుతారు. వీరి పదవీ కాలం పదవి చేపట్టిన తేదీ నుంచి ఆరు సంవత్సరాలు లేదా 65 సంవత్సరాలు వయసు నిండే వరకు చేస్తారు. పదవీకాలం కంటే ముందే వీరు తమ పదవులకు స్వచ్ఛందంగా రాజీనామా చేయవచ్చు. రాజీనామాను మాత్రం రాష్ట్రపతికి సమర్పించాలి.

## పటాన్‌చెరులో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్..
## హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

**సంగారెడ్డి :** మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల



పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్ లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి హరీశ్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్ నాయకత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.

# మొబైల్ రికవరీలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు జాతీయ కీర్తి

**సీఈఐఆర్ తో విశిష్ట విజయం సాధించిన జిల్లా పోలీసులు**

**78% మొబైల్ రికవరీ రేటుతో దక్షిణాది రాష్ట్రాలలో సిరిసిల్ల జిల్లా మొదటి స్థానం**

**జిల్లా పోలీసుల పనితీరును ప్రశంసించిన రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి**




**రాజన్న సిరిసిల్ల** : రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు మొబైల్ ఫోన్ రికవరీలో దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించి విశిష్ట ఘనతను తమ ఖాతాలో వేసుకున్నారు. సీఈఐఆర్ వ్యవస్థను సమర్ధవంతంగా వినియోగిస్తూ 78 శాతం మొబైల్ రికవరీ రేటు సాధించి, దక్షిణాది రాష్ట్రాలలో ప్రథమ స్థానంలో నిలవడం జిల్లా పోలీస్ యంత్రాంగం గర్వకారణమైన విజయం సాధించారు. జిల్లాలో వివిధ సందర్భాల్లో పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లపై వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం డిజిటల్ ట్రాకింగ్ విధానాలు, సీ ఈ ఐ అర్ , అప్లికేషన్‌ను సమర్థంగా ఉపయోగించడం ద్వారా ఇప్పటివరకు మొత్తం 2,286 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేస్తూ 78 శాతం రికవరీ రేటు సాధించడం విశేషం. ఈ అద్భుతమైన పనితీరుతో దక్షిణాది రాష్ట్రాలన్నింటిలో రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్. జిల్లా పోలీస్ అధికారులను అభినందిస్తూ ప్రశంసలు కురిపించి, హర్షం వ్యక్తం చేశారు. మొబైల్ రికవరీలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ శాఖ న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో సౌత్ ఇండియా లెవెల్‌లో మొదటి స్థానం జిల్లా పోలీసులకు దక్కడం గర్వకారణం అని పేర్కొన్నారు ఈ నెల 12వ తేదీన కేరళ లోని ఎర్నాకులంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి సదస్సుకు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే హాజరై, సీఈ ఐఅర్, ద్వారా మొబైల్ ఫోన్ రికవరీలో అనుసరించిన ఉత్తమ విధానాలు, కార్యాచరణ వ్యూహాలు, విజయవంతమైన అనుభవాలను కాన్ఫరెన్స్‌లో వివరించి అవార్డును స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ రికవరీలో ఆల్ ఇండియా స్థాయిలో గుర్తింపు రావడం, దక్షిణాది రాష్ట్రాలలో మొదటి స్థానం సాధించడం తెలంగాణ పోలీసుల పనితీరు, నిబద్ధతకు నిదర్శనం అని పేర్కొన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే బాధ్యతాయుతంగా, తక్షణ స్పందనతో వ్యవహరించడం, అఇఎఖీ వంటి ఆధునిక డిజిటల్ వ్యవస్థలను పూర్తి స్థాయిలో వినియోగించడం, సాంకేతిక నైపుణ్యంతో ట్రాకింగ్ నిర్వహించడం వల్లే ఈ స్థాయి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా తక్షణమే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు అఇఎఖీ పోర్టల్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. మొబైల్ ఫోన్ రికవరీలో విశేష ప్రతిభ కనబర్చిన ఐటీ కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ తిరుమలేష్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందిం చారు. భవిష్యత్తులో కూడా ఇదే అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన, పారదర్శకమైన పోలీస్ సేవలను అందించడమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగిస్తూ, ప్రజల నమ్మకాన్ని బలపరచే విధంగా పోలీస్ శాఖ ముందుకు సాగుతుందని ఎస్పీమహేష్ బి గితే.తెలిపారు

# యశోధ ఆస్పత్రిలో అరుదైన చికిత్స




**హైదరాబాద్** : సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ వైద్యులు, 10 నెలల వయసున్న బాలుడికి సోకిన అరుదైన కంజెనిటల్ అమేగాకారియోసైటిక్ థ్రోంబోసైటోపెనియా అనే వ్యాధిని విజయవంతంగా నయం చేశారు. ఇది వంశపారం పర్యంగా వచ్చే బోన్‌మారో సమస్య. దీనివల్ల రక్తంలో ప్లేట్‌లెట్స్ గణనీయంగా తగ్గిపోయి, ప్రాణాంతక రక్తస్రావం జరిగుతూ ఉంటుంది. దీనికి ఏకైక శాశ్వత పరిష్కారం హెమటోపోయిటిక్ స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్. అరుదైన ఈ చికిత్సను ఈ బాలుడికి విజయవంతంగా నిర్వహించారు యశోద హాస్పిటల్స్ వైద్యులు. ప్లేట్‌లెట్స్ కౌంట్ నిరంతరంగా తక్కువగా ఉండటంతో ఆ బాలుడిని యశోద హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. సమగ్ర క్లినికల్, ల్యాబొరేటరీ పరీక్షల తర్వాత వ్యాధిగా నిర్ధారించారు. ఆ బాలుడి గ్రూప్‌నకు పూర్తిగా సరిపోయే దాత దొరకకపోవడంతో మరో సమస్య ఎదురైంది. అయితే బాలుడి తండ్రిని హాప్లో ఐడెంటికల్ స్టెమ్ సెల్ దాతగా ఎంపిక చేసి, ఆలస్యం చేయకుండా ట్రాన్స్‌ప్లాంట్ ప్రక్రియను పూర్తి చేశారు. ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత ఆసుపత్రిలో ఉన్న సమయంలో, ఆహారం తింటున్నప్పుడు అవి శ్వాసనాళంలోకి వెళ్లడంతో మరో సమస్య ఎదురైంది. బాలుడికి అకస్మాత్తుగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడింది. ఆక్సిజన్ తగ్గడం, గుండె వేగం తగ్గడం వంటి సమస్యలు తలెత్తాయి. వెంటనే పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేర్చి, నాలుగు రోజుల పాటు మెకానికల్ వెంటిలేషన్ అందించారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణతో బాలుడు పూర్తిగా కోలుకున్నాడు. ప్రస్తుతం బాలుడి రక్తంలో ప్లేట్‌లెట్ కౌంట్స్ మెరుగుపడ్డాయి. ప్లేట్‌లెట్ ట్రాన్స్‌ఫ్యూషన్ అవసరం లేకుండానే బాలుడి ఆరోగ్యం నిలకడగా ఉంది. దీంతో ఆపరేషన్ విజయవంతమైందని వైద్యులు ప్రకటించారు. సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ డాక్టర్, సీనియర్ కన్సల్టెంట్ హెమటో–ఆంకాలజీ, ఃఓ ఫిజీషియన్ కరణం అశోక్ కుమార్ ఈ కేసు గురించి మాట్లాడుతూ " కంజెనిటల్ అమెగాకారియోసైటిక్ థ్రోంబోసైటోపెనియా అనేది చాలా అరుదైన, తీవ్రమైన వ్యాధి. సకాలంలో స్పందించకపోతే ఇది ప్రాణాంతకం కావచ్చు. స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ దీనికి ఏకైక పరిష్కారం. ఈ కేసు ద్వారా ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించడం, అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉండటం ఎంత ముఖ్యమో అర్థమవుతుంది, మల్టీడిసిప్లినరీ కేర్‌తో, పీడియాట్రిక్ బ్లడ్ డిజార్డర్స్‌కి కూడా విజయవంతంగా చికిత్స చేయవచ్చు" అని తెలిపారు. ఈ చికిత్స విజయవంతం కావడంలో యశోద హాస్పిటల్స్ హెమటాలజీ ఒ ట్రాన్స్‌ప్లాంటేషన్, పీడియాట్రిక్స్, ట్రాన్స్‌ఫ్యూషన్ మెడిసిన్, క్రిటికల్ కేర్, నర్సింగ్, హాస్పిటల్ మేనేజ్‌మెంట్ విభాగాలకు తల్లిదండురుల కృతజ్ఞత చెప్పారు. గతంలో ప్రాణాంతకమని భావించిన అనేక రకాల పీడియాట్రిక్ బ్లడ్ డిజార్డర్స్, నేడు ఆధునిక వైద్య పురోగతి వల్ల నయం చేయవచ్చని ఈ కేసు నిరూపిస్తోంది. అయితే, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం, సరైన చికిత్స అందించడం అత్యంత కీలకమని గుర్తుచేస్తోంది.

# బీఆర్ఎస్ బీసి వ్యతిరేక పార్టీ



**హైదరాబాద్** : బీఆర్ఎస్‌పై కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని అధికారికంగా ప్రకటించారని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు వ్యతిరేకిస్తూ పోరాటం చేస్తున్న వారి నోటి కాడ ముద్ద లాక్కున్న బుట్టంగారి మాధవ రెడ్డికి టికెట్ ఇవ్వడంతో స్పష్టమైందన్నారు. ఆయనకు మున్సిపల్ ఎన్నికల బరిలో నిలబెట్టి తాము బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని బీఆర్ఎస్ రాజముద్ర వేసి చెప్పిందన్నారు. అలా కాదనుకుంటే ఆ పార్టీ ప్రజలకు వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఉందని డిమాండ్ చేశారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీలక విషయాలు వెల్లడించారు. బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం జాగృతి సహా బీసీ సంఘాలన్నీ పోరాటం చేస్తున్నాయని గుర్తు చేశారు. ఎన్నో రోజులు పోరాటం చేసి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 42 శాతం రిజర్వేషన్ల బిల్లు వచ్చేలా చేశామని వివరించారు. కానీ బుట్టంగారి మాధవ్ రెడ్డి సహా మరొక వ్యక్తి దీనిపై పిటిషన్ వేశారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తికి ఇప్పుడు బీఆర్ఎస్ టికెట్ ఇచ్చిందని మండిపడ్డారు. అంటే ఈ కేసును బీఆర్ఎస్ వేయించిందా? బీసీల రిజర్వేషన్లకు బీఆర్ఎస్ వ్యతిరేకమా? అని ప్రశ్నించారు. ఈ మాధవ్ రెడ్డి అనే వ్యక్తి హరీష్ రావుకి చాలా దగ్గర వ్యక్తి అని తెలిపారు. హరీష్ రావు పర్సనల్ లాయర్ ఈ కేసు వేయించారని ఆరోపించారు. అప్పుడు దీని వెనుక ఉన్నది హరీష్ మాత్రమే అని విమర్శించారు. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ ఆయనకు టికెట్ ఇవ్వటం కారణంగా దీని వెనుక బీఆర్ఎస్ మొత్తం ఉన్నట్లు అర్థమవుతోందన్నారు. తెలంగాణలో 56 శాతం ఉన్న బీసీల నోటికాడి బుక్క గుంజుకునే ప్రయత్నం చేసిన వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారని నిలదీశారు. బీఆర్ఎస్ అసలు బీసీల విషయంలో చిత్తశుద్ధితో లేదని ధ్వజమెత్తారు కవిత. పార్టీ పరంగా కూడా వాళ్లు మీటింగ్ పెట్టలేదన్నారు. బీసీ ప్రజాప్రతినిధుల ఫోరమ్ పేరుతో మాత్రమే మీటింగ్‌లు పెట్టారని తెలిపారు. జనగణనన విషయంలో కూడా ముందు కన్ఫ్యూజ్ చేశారని, తర్వాత మళ్లీ జనగణన చేయాలంటూ డిమాండ్ చేశారన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో అంతా రోడ్లపైకి వస్తే కానీ వాళ్ల మీటింగ్ లు కార్యరూపం దాల్చలేదని వివరించారు. అందుకే బీసీలంతా కూడా బీఆర్ఎస్ పార్టీ వైఖరిని గమనించాలని కవిత విజ్ఞప్తి చేశారు. బుట్టంగారి మాధవ్ రెడ్డిని నాయకుడిని చేసింది జాగృతియేనని తెలిపారు. హరీష్ రావు ఆయనను తప్పుదోవ పట్టించి కేసు వేయించారని ఆరోపించారు. బీఆర్ఎస్ పరిస్థితి ఇలా ఉంటే కాంగ్రెస్ పార్టీ కూడా తక్కువ తినలేదని చెప్పుకొచ్చారు కవిత. బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన వారికి మునిసిపల్ ఎన్నికలకు ఇన్‌ఛార్జులు నియమించారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే అరికపూడి గాంధీని నిజామాబాద్ కాంగ్రెస్ ఇంఛార్జ్ గా చేస్తే, ప్రకాశ్ గౌడ్, తెల్లం వెంకట్ రావును కూడా తమ పార్టీ ఇన్‌ఛార్జ్‌ల జాబితాలో చోటు కల్పించారని అన్నారు. వీళ్లంతా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలని స్పీకర్ ప్రకటిస్తే ఇప్పుడు కాంగ్రెస్ మాత్రం అందుకు భిన్నంగా నవ్విపోదురుగాక నాకేటీ సిగ్గు అన్నట్లుగా ఎన్నికల బాధ్యతలు అప్పగించిందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాలు పట్టుకొని తిరగడం కాదని, కాంగ్రెస్‌లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని సూచించారు. ఇప్పటి వరకు పాలన చూసిన ప్రజలంతా తమతో కలిసి వస్తున్నారని కవిత అన్నారు. కొన్ని పార్టీలు కలిసి వచ్చాయని తెలిపారు. అందులో భాగంగానే మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి తరపున సింహం గుర్తుపై కొందరు పోటీ చేస్తున్నారని వెల్లడించారు. ప్రశ్నించే తమలాంటి వాళ్లతోపాటు సీపీఎం, న్యూ డెమాక్రసీ, స్వతంత్ర అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరుతున్నారని వివరించారు. తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మగౌరవ సభను ఈ నెల 12 న నిర్వహిస్తున్నామని, ఈ సభకు ఉద్యమకారులు, అమరుల కుటుంబ సభ్యులు, తెలంగాణ వాదులు హాజరుకావాలని ఆహ్వానించారు.

# 23వ వార్డ్ సమస్యలు పరిష్కరిస్తా ఆశీర్వదించండి

**కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.**

**తెలుగుఆంజనేయులు**



**వనపర్తి** : 23వ వార్డులోని భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి ఉందే కోటి. తెలుగు ఆంజనేయులు 23 వ వార్డు అభివృద్ధి చేయడానికి ముందంజలో నేనుంటా ప్రజలు గెలిపించి ఆశీస్సులు ఇవ్వాలని కోరుతూ ఈరోజు స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద ముదిరాజు మద్దతు తెలియజేయడం జరిగింది. వనపర్తి పట్టణం వనపర్తి జిల్లాలో బిజెపి అభ్యర్థి తెలుగు ఆంజనేయులు ఇంటింటికి ప్రచారం చేస్తూ అభివృద్ధి చేస్తాను సమస్యలు పరిష్కరిస్తాను కమలం గుర్తుకు ఓటెయ్యం డి ప్రజలను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ ఓటేయండి అని ప్రచారం చేస్తూ అందరి అభ్యర్థులు కన్నా ముందడుగులో ఉన్నాడు 23వ వార్డు అభివృద్ధి నా లక్ష్యం కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి. ఈ కార్యక్రమంలో వాకిటి సుదర్శన్ వార్డు ఇంచార్జ్, బిజెపి సీనియర్ నాయకులు మల్లెల శ్రీనివాసులు ,సీనియర్ నాయకులు సంద వెంకటేష్, ఉందే కోటి వెంకటేష్, ఈశ్వర్ గౌడ్, నాగరాజు ,చంద్రశేఖర్, నాగన్న, మహిళలు చంద్రమ్మ, కృష్ణవేణి, నాగమణి, కౌసల్య, కవిత, సుమిత్రమ్మ మాజీ కౌన్సిలర్, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయండి

**మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**





**హుస్నాబాద్** : హుస్నాబాద్ పట్టణంలో అభివృద్ధి పరుగు లెత్తాలంటే టిఆర్ఎస్ అభ్యర్థుల కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని 6, 7, 8, 18, 19 వార్డుల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకసారి కాంగ్రెస్ పార్టీని నమ్మి దేవుడు లాంటి కెసిఆర్ ను దూరం చేసుకున్నామని, మరోసారి వాళ్ళ గారడి మాటలు నమ్మి మోసపోవద్దని ఓటర్లకు పిలుపునిచ్చారు. గారడీ మాటలు, మోసం చేయడంలో అక్కడ సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుంటారని అన్నారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చాక మొండిచూయి చూపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేని అన్నారు. బాగా అభివృద్ధి చేస్తే పొన్నం ఇంటింటికి తిరిగి ఓట్లు ఎందుకు అడుగుతున్నాడని ప్రశ్నించారు. అభివృద్ధి జరిగితే ప్రజలే ఓట్లే వేస్తారు కదా అని అన్నారు. మంత్రి పొన్నంకు మాటలు తప్ప పనులు చేయడం చేతకాదు అన్నారు. ఎదుటివాళ్లను బురిడీ కొట్టించి ప్రయోజనం పొందడమే ఆయన లక్ష్యం అని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మాటతప్పిన కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నెలకు రూ.2500లు, తులం బంగారం,స్కూటీల గురించి అడిగి నిలదీయాలని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచి మున్సిపల్ను కైవసం చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ను కొట్టే దెబ్బకు 6 గ్యారంటీలు మొత్తం అమలు కావాలన్నారు. మంత్రి పొన్నం చెప్పే అబద్ధాల కోరు మాటలను నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి హుస్నాబాద్ అభివృద్ధికి బాటలు వేయాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల అభ్యర్థులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పోరులో హామీల బాండ్ పేపర్

**సొంత డబ్బుతో సంక్షేమ పథకాలకు అభ్యర్థి హామీ**

**పెళ్లికి రూ.25 వేలు, ఆడపిల్ల పుడితే రూ.10 వేలు అందిస్తానని వెల్లడి**

**బాండ్ పేపర్ తో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం**

**హైదరాబాద్** : తెలంగాణలో మున్సిపల్ పోరు రసవత్తరంగా మారింది. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ముగియగా.. బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకోవడానికి వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. కార్పొరేటర్ గా గెలిపిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తామని హామీ ఇస్తున్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ పోరులో నిలిచిన ఓ అభ్యర్థి తనను గెలిపిస్తే సొంత డబ్బుతో సంక్షేమ కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. తన హామీలను బాండ్ పేపర్ పై రాసిచ్చారు. ఆ బాండ్ పేపర్ తో ఇంటింటికీ తిరుగుతూ తనకు ఓటేయాలంటూ ప్రచారం చేస్తున్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ 9వ వార్డు నుంచి ఆల్ ఇండియా ఫ్వార్వార్డ్ బ్లాక్ పార్టీ తరఫున గొట్టం మహేశ్ పోటీ చేస్తున్నారు. తనను గెలిపిస్తే చేపట్టబోయే పనులు, వార్డు ప్రజల సంక్షేమం కోసం అమలు చేయబోయే పథకాలను మహేశ్ ఓ బాండ్ పేపర్ పై రాసి మరీ విడుదల చేశారు. వార్డులో పెళ్లి చేసుకునే యువతులకు రూ.25,016 కానుక, ఆడపిల్ల పుడితే రూ.10,016, మగ పిల్లాడు పుడితే రూ.5,016 అందిస్తానని చెప్పారు. ఈ హామీలను అమలు చేయలేకపోతే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని బాండ్ పేపర్ లో పేర్కొన్నారు.

## మీట్ యూవర్ సీపీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సజ్జనార్

**హైదరాబాద్** : ప్రజలకు, పోలీసులకు మధ్య సంబంధాలు బలోపేతం చేసే దిశగా హైదరాబాద్ నగర పోలీసులు మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగరవాసులు తమ సమస్యలు, ఫిర్యాదులు, సూచనలను నేరుగా కమిషనర్కే తెలియజేసేందుకు వీలుగా 'మీట్ యువర్ సీపీ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఈ కొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. దీని ద్వారా ఎలాంటి ముందస్తు అపాయింట్మెంట్ అవసరం లేకుండానే ప్రజలు ఆయన్ను కలిసి తమ గోడు వెళ్లబోసుకోవచ్చు. ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటల నుంచి బంజారాహిల్స్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లో ఉన్న పోలీస్ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ప్రజలకు అందుబాటులో ఉంటారు. ముఖ్యంగా, పాతబస్తీ వాసులు సుదూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా, వారి సౌకర్యార్థం ప్రతి శుక్రవారం పురానీ హవేలీలోని కోత్వాల్ హౌస్లో ప్రత్యేకంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.'మీట్ యువర్ సీపీ' కార్యక్రమం గురించి కమిషనర్ సజ్జనార్ తన 'ఎక్స్' ఖాతా ద్వారా ఒక వీడియోను పంచుకున్నారు

## రేవంత్ నా నోరు నొక్కేస్తున్నారు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టమని చెప్పారని, కానీ ఇప్పుడు నేను ఓట్లతో కొడదామని చెబుతున్నానని కాంగ్రెస్ పార్టీ జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి అన్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన సంజయ్ కుమార్ ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వార్తలు వచ్చాయి. అయితే తాను అధికార పార్టీలో చేరలేదని, అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని వివరణ ఇచ్చారు. నాటి నుంచి జీవన్ రెడ్డి అలక బూనారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లోనూ సంజయ్ వర్గానికి ముప్పై సీట్లు, తన వర్గానికి 20 సీట్లు మాత్రమే ఇచ్చారని జీవన్ రెడ్డి ఆరోపించారు. ఈ క్రమంలో జీవన్ రెడ్డి వర్గానికి చెందిన పలువురు నాయకులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. వారి తరఫున ఆయన ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నిన్న చెప్పారని, అలాంటప్పుడు ఆయన అదే పార్టీలో ఉండాలని, కాంగ్రెస్‌లోకి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే, ఆయన పార్టీని చక్కదిద్దుకోవాలి తప్ప తన పార్టీలో చిచ్చు పెట్టవద్దని సూచించారు. ఇన్నాళ్లు తాను పార్టీ జెండాను మోస్తే ఇప్పుడు వచ్చి ఆయన తన్నుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు నా గొంతు కోద్దామని చూస్తున్నారని, తన గొంతు కోయాలంటే తన కార్యకర్తలను దాటి రావాలని అన్నారు. జీవితం అయిపోయే ముందు తనకు దుఃఖం తెప్పించారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే రేవంత్ రెడ్డి రాళ్లతో కొట్టమని చెప్పినప్పటికీ మనం ఓటు అనే ఆయుధంతో కొడదామని అన్నారు. చేయి గుర్తును తన్నుకుపోయారని అన్నారు.